

కన్నప్రేమను మరిచి రోకలిబండతో కొట్టి

- దివ్యాంగుడైన కొడుకును చంపిన తండ్రి
- మద్యం మత్తులో ఘాతుకం

7 లో

సంగారెడ్డి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలకు..

6 నుంచి 12వ తరగతి వరకు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని దామోదర్‌ను కోరిన జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 7 : సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఇతర వర్గాల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టీ.జగ్గారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాల, బాలికల కోసం ప్రతీ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట పట్టణం సిద్దాపూర్ గ్రామ శివారులోని 268 సర్వే నంబరులో 11.33 ఎకరాలు, 269 సర్వే నంబరులో 18.9 ఎకరాల భూమిని గుర్తించి కలెక్టర్ క్రాంతి వల్లూరు సీసీఎల్ఏకు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఇతర వర్గాల కోసం నిర్మించనున్న గురుకుల పాఠశాలల సముదాయాల నిధులు తక్షణమే మంజూరు చేయించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు.



మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రాన్ని అందజేస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి



మోదీని కలిసిన ఎంపీ రఘునందన్‌రావు

దుబ్బాక/మెదక్ అర్బన్, ఆగస్టు 7: చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మోదీకి నూలుపోగు దండను సమర్పించారు. అలాగే ఆయన కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిశారు. తెల్లపూర్ నుంచి సిద్దిపేట వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ.. తెల్లపూర్-పటాన్‌చెరువు-సంగారెడ్డి-జోగిపేట-మెదక్-రామాయంపేట మీదుగా సిద్దిపేట వరకు రైల్వేలైన్ నిర్మాణం కోసం సర్వే పూర్తి చేశారన్నారు. ఈ లైన్‌తో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వినతిని పరిశీలించి ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చేగుంట దగ్గర ఆర్వోబీ(రైల్వేఓవర్ బ్రిడ్జి)ను నిర్మించాలని కేంద్ర మంత్రిని కోరారు.



మోదీకి నూలుపోగు దండను సమర్పిస్తున్న రఘునందన్‌రావు

మెదక్ జిల్లా హవేలీఘనపూర్ ఎస్ఐ ఆనంద్‌గౌడ్ జూలై 8వ తేదీన రూ.20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ యజమానిని లంచం డిమాండ్ చేయడమే ఇందుకు కారణం.

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం ఎస్ఐ శివకుమార్‌ను ఈనెల 1న సస్పెండ్ చేశారు. విధుల్లో క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించడంతోపాటు అవినీతి ఆరోపణలు వచ్చాయి. బాధితుల ఫిర్యాదుపై విచారణ చేపట్టిన అనంతరం సస్పెండ్ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు.

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలానికి సంబంధించిన ఓ భూవివాదంలో జోక్యం చేసుకొని భూపత్రాలు దగ్గర పెట్టుకున్న సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకట కిషోర్ ఏసీబీకి చిక్కాడు. సస్పెండ్ అయినప్పటికీ రూ. కోటిన్నర లంచం అడిగి రూ.5లక్షల తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.

మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఇద్దరు కానిస్టేబుళ్లు రాము, రవి ఓ ఫిర్యాదుదారుడి వద్ద డబ్బులు తీసుకున్నట్లుగా ఆరోపణలు రావడంతో విచారణ జరిపి జూలై 24వ తేదీన వారిద్దరిని ఎస్పీ సస్పెండ్ చేశారు.

సిద్దిపేట టూటౌన్‌లో కానిస్టేబుల్ రవీందర్ ఇసుక లారీలు, ట్రాక్టర్ల వద్ద డబ్బు వసూళ్లకు పాల్పడుతున్న విషయంపై విచారణ జరిపారు. నిజమని తేలడంతో జూన్ 24న సీపీ అనురాధ సస్పెండ్ చేశారు.

ఇవి మాత్రమే కాదు.. ఉమ్మడి జిల్లాలో పలు పోలీస్‌స్టేషన్లలోని కొంతమంది ఖాకీల ఆగడాలు పెచ్చురిల్లుతున్నాయనే ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి.

ఖాకీల కక్కుర్తి

పోలీసు శాఖపై అవినీతి ఆరోపణలు

- చర్యలు చేపడుతున్నా మారని వైనం
- భూతగాదాలు, సెటిల్మెంట్లలో జోక్యం
- అక్రమ దందాల్లోనూ మామూళ్ల పర్వం
- ఏసీబీ, ఉన్నతాధికారుల యాక్షన్
- ఇటీవల వెలుగు చూస్తున్న ఘటనలు



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, ఆగస్టు 7 : ఉమ్మడి జిల్లాలోని పోలీసు శాఖను అప్రతిష్ఠకు గురిచేసేలా ఆ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఇటు సిద్దిపేట సీపీ, అటు మెదక్, సంగారెడ్డి ఎస్పీలు అవినీతి, అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. కానీ, పలువురు సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్ల చర్యలు ఆ శాఖకు కళంకాన్ని తీసుకువస్తున్నాయి. దీనికి ఇటీవల చోటుచేసుకున్న పలు ఘటనలే నిదర్శనంగా మారాయి.

అవినీతికి అలవాటుపడుతూ..

పోలీసు వృత్తిలో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మార్గదర్శకులుగా నిలవాల్సిన వారే దారి తప్పుతున్నారు. కొంతమంది మూలంగా అందరికీ చెడ్డపేరు వస్తోంది. ప్రధానంగా ఫిర్యాదులు రాగానే సదరు విషయంలో ఎంత గిట్టుబాటు అవుతుందోనని చూసుకునేవారూ లేకపోలేదనే విమర్శలున్నాయి. కొందరైతే ఇరువర్గాల నుంచీ డబ్బు దండుకుంటున్నారనే పేరుంది. ఇక మద్యం దుకాణాలు, ఇసుక అక్రమ రవాణా, బెల్టుషాపులు, అక్రమ బియ్యం వ్యాపారాల నుంచి నెలవారీ మామూళ్లు టంచన్‌గా తీసుకునే వాళ్లు సైతం పలుచోట్ల ఉన్నారు. కేసులను తప్పుదారి పట్టించడం, ఛార్జీషీట్లలో పేర్లను తొలగించడం, స్టేషన్ బెయిల్ పేరిట ఆశించడం తదితర వ్యవహారాల్లోనూ ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సివిల్ పంచాయతీల్లో జోక్యం చేసుకోరాదనే నిబంధన ఉండగా.. వీటిని క్రిమినల్ కేసులుగా నమోదు చేసి పరిష్కరించే



బాధ్యతను మీదేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అక్కడ ఇస్తూ.. ఇక్కడ పుచ్చుకుంటూ

సమర్థవంతమైన ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలు ఉన్నప్పటికీ అధికార పార్టీ నేతలు చెప్పిన వారికే పోస్టింగులు ఇవ్వాల్సిన పరిస్థితి ఉన్నతాధికారులకు దాపురించింది. మంచి పోలీస్‌స్టేషన్ పోస్టింగ్ కావాలంటే సదరు నేతలకు ఎంతోకొంత ఇచ్చుకోవాల్సిందేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ పెట్టిన పెట్టుబడితోపాటు లాభం పొందాలంటే అందినకాడికి దండుకోవడమే ఉపాయంగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు. పోస్టింగుల విషయంలో జిల్లా ఉన్నతాధికారులు సైతం పూర్తిస్థాయిలో ప్రభావం చూపలేకపోతున్నారు. సిద్దిపేట, మెదక్ జిల్లాలలో పోలీస్ ఉన్నతాధికారులు ఇచ్చిన పోస్టింగులపై అధికార పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లుగా తెలిసింది. తమకు తెలియకుండా ఏ ఒక్కరూ పోస్టింగ్ తెచ్చుకోవద్దనే స్థాయిలో అల్టిమేటం జారీ చేస్తున్నట్లుగా సమాచారం. అదే విధంగా ఉమ్మడి జిల్లాలోనూ జరిగిన పలు బదిలీలలో అధికార పార్టీ నేతల హస్తం లేకపోలేదు.

హెచ్చరించినా మారకుండా

మెదక్ నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్‌కుమార్‌రెడ్డి వచ్చీరావడంతోనే ప్రత్యేక చర్యలు చేపట్టారు. అవినీతి రహితంగా సేవలందించాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్‌స్టేషన్లను ఆకస్మిక తనిఖీలు చేస్తూ హెచ్చరిస్తున్నారు. ఇక సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ సైతం నిత్యం టెలీకాన్ఫరెన్సులలో సిబ్బందిని హెచ్చరిస్తుంటారు. అవినీతితోపాటు విధుల్లో నిర్లక్ష్యం వహించినవారిపై అనేక చర్యలు తీసుకున్నారు. అదే విధంగా సంగారెడ్డి ఎస్పీ రూపేష్ కూడా ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తుంటారు. శాంతిభద్రతల పరిరక్షణ, అవినీతి నియంత్రణపై దృష్టి పెడుతుంటారు. అక్రమ దందాలపైనా నిఘా ఉంచారు.

పోలీసుల మరిన్ని ఆగడాలు

- మెదక్ జిల్లాలో ఇసుక ట్రాక్టర్‌ను వదిలిపెట్టేందుకు స్టేషన్ రైటర్ సురేందర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఇదే కేసులో ఎస్ఐ అమర్, కానిస్టేబుల్ బాసిత్ డబ్బు తీసుకున్నట్లు రుజువు కావడంతో అప్పటి ఎస్పీ బాలస్వామి వారిని సస్పెండ్ చేశారు.
- దుబ్బాక పరిధిలోని ఓ ఎస్ఐపై తాజాగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. ఆ స్టేషన్ నుంచి వచ్చిన పిటీషన్లను నాన్చడం, ఎఫ్ఐఆర్‌లు చేయడంలో జాప్యం చేయడం, ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తించారనే ఆరోపణలు ఉన్నాయి.
- కుటుంబ కలహాల నేపథ్యంలో కొమురవెల్లి ఎస్ఐ భార్య అదే పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేయడంతో ఎస్ఐ నాగరాజును సస్పెండ్ చేశారు.
- ఇసుక అక్రమ రవాణా, సివిల్ తగాదాల్లో జోక్యంపై సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఆంధ్రజ్యోతి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి దినపత్రిక హైదరాబాద్,
మెదక్, రంగారెడ్డి జిల్లా డెస్కులలో పనిచేయడానికి
అనుభవం కలిగిన జర్నలిస్టులు కావాలి

- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరు కండి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ	సమయం
14.08.2024	మధ్యాహ్నం 3.00 గంటలకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
040-23558233

చిరునామా:
ప్లాట్ నెం. 76, అక్షర్ లేఅవుట్,
రోడ్డు నం. 70, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033



నారాయణఖేడ్‌లోని గ్రామీణ వికాస్ బ్యాంకులోనికి వెళ్లేందుకు తోసుకుంటున్న రైతులు

పడిగాపులు

- రుణం కోసం బ్యాంకులకు రైతులు

నారాయణఖేడ్, ఆగస్టు 7 : నారాయణఖేడ్ నియోజకవర్గంలో రెండు విడతలు కలిపి దాదాపు 20 వేల మందికి పైగా రైతులకు రుణమాఫీ అయ్యింది. దీంతో తిరిగి రుణాలు పొందడానికి రైతులు బ్యాంకుల వద్దకు వెళ్తున్నారు. ఒకేసారి అన్ని గ్రామాల నుంచి రైతులు బ్యాంకులకు చేరుకోవడంతో రద్దీగా మారుతుంది. కొన్ని బ్యాంకుల్లో నేరుగా వెళ్లి కొత్త రుణాలు ఇవ్వాలని కోరితే సిబ్బంది పట్టించుకోవడం లేదని, దళారులతో వెళ్తేనే పనులు ముందుకు సాగుతున్నాయని పలువురు పేర్కొన్నారు. అధికారులు స్పందించి గ్రామాల వారీగా తేదీలు ప్రకటించి సేవలు అందించాలని, అన్ని శాఖల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

జిల్లావ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు: సంగారెడ్డి ఎస్పీ రూపేష్

సంగారెడ్డి క్రైం, ఆగస్టు 7: సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతినెలా మొదటి బుధవారం సైబర్ జాగృక్ దివాస్ పేరుతో జిల్లావ్యాప్తంగా వివిధరకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ సైబర్ క్రైం అనేది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య అని, సైబర్ నేరాల గురవుతున్న వాళ్లలో అధికంగా విద్యావంతులే ఉండటం దురదృష్టకరమని అన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15am | INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
INOX జీఎస్‌ఎమ్ - మదీనాగూడ 11.10am | కె.పి.సినిమాస్ - చందానగర్ 10.30am
PVR ఎస్2 - వరంగల్ 4.40pm | PVR వేణుమాల్ - నిజామాబాద్ 5.20pm

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల

ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30

శాంతి 70 - నారాయణగూడ 7.30,11.00,2.15,6.00,9.30
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am

తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30 | రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 6.00,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 7.30,11.30,2.30,6.30,9.30 | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 8.00,11.30,2.45,6.30,9.30

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.00,10.00,10.15,12.05,3.30,4.00,6.55,7.05,10.20,10.30 | ఏషియన్ రాధిక - కాప్రా 10.15,4.15,7.20,10.35 | స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,2.30,6.00,9.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,10.00,11.15, | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00,1.15,4.15,7.15,10.35 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,4.00,7.35,11.10

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల

విజయ్ సేతుపతి, సమంత, పుష్ప ఫేమ్ ఫహద్ ఫాజిల్, రమ్యకృష్ణ, మిస్కిన్ నటించిన భారీ చిత్రం


VIJAY SETHUPATI IN DIFFERENT CHARACTER



మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | మెట్రో 70ఎంఎం - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70 ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.25pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00,5.00,11.00
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm

LACHHURAM PRODUCTIONS 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30 | తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.15am
INOX జీఎస్‌ఎమ్ - మదీనగూడ 2.45pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm | జీపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00pm | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.15pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 7.00pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm | కె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ఎస్2 70 - వరంగల్ | వేణుమాల్ - నిజామాబాద్ | వెంకటరమణ - వరంగల్ | అలంకార్ 70 - సూర్యాపేట
శ్రీదేవి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | వసుంధర 70 - భువనగిరి
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ ఎ/సి - కోదాడ | తిరుమల 70 - కరీంనగర్ | దేవి 70 ఎంఎం - జడ్చర్ల
గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | మురళి 70 - జమ్మికుంట | కిన్నెర 70 - హాలియా

RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am | PVR గలేరియా - పంజాగుట్ట 11.05am

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

RAJENDRA FILMS 9848162553

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45am | INOX జీఎస్‌ఎమ్ - మదీనగూడ 7.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.45pm | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.45pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.45am | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 12.10pm

PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ
PVR గలేరియా - పంజాగుట్ట | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్
PVR ఎస్2 70 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ ఎ/సి - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | సినిమాస్ - ఆర్మూర్

SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల | వెంకటసాయి 70 - కేసరి
INOX జీఎస్‌ఎమ్ - మదీనగూడ 5.10pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm

ONE MEDIA THRO GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 2.15,6.15,9.15 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,6.15 | శ్రీలక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15
శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | సాయిపూజ థియేటర్ - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SURAKSH ENTERTAINMENT MEDIA 9133164555

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.35pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm | ఏషియన్ రాధిక - కాప్రా 10.35am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm | సినిమాస్ - బాలానగర్ 10.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.20pm | సినిమాస్ - చందానగర్ 10.40pm
INOX జీఎస్‌ఎమ్ - మదీనగూడ 2.05pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.25,11.15 | కె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm

PVR INOX PICTURES RELEASE: 9963883444

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | పిస్తేషనపప్లెస్ - ఖైరతాబాద్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్ | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

స్థానికతపై జీవో 33 సమగ్రంగా లేదు

- కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ బిడ్డలకు నష్టం
- కేంద్రం గ్రామాలకు ఇచ్చిన నిధులను దారి మళ్లించారు: హరీశ్

హైదరాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు తెలంగాణ బిడ్డలకు నష్టం కలిగిస్తున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎంబీబీఎస్ అడ్మిషన్ల విషయంలో జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని, తెలంగాణ బిడ్డలే నాన్ లోకల్ అవుతున్నారన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సర్కారు గుడ్డెద్దు చేలో పడ్డట్టు వ్యవహరిస్తోందన్నారు. 2024 జూన్ 2 నాటికి తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తికావడంతో స్థానికత నిర్ధారణకు సొంత నిబంధనలు రూపొందించుకోవడానికి రాష్ట్రానికి అవకాశం దక్కిందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బిడ్డలకు విద్యా సంస్థల్లో ప్రవేశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఆలోచన చేసి, నిబంధనలు తయారు చేయాల్సి ఉండగా.. అలాంటిదేం లేకుండా ఎంబీబీఎస్ అడ్మిషన్ల కోసం 33 జీవో తెచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ అంశంలోనూ సరిగా అవగాహన లేదని, అందుకే 9 నుంచి 12వ తరగతి వరకు ఎక్కడ చదివితే దాన్నే స్థానికతగా నిర్ణయిస్తూ జీవో తెచ్చిందన్నారు. దీని వల్ల తెలంగాణ బిడ్డలు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉందన్నారు. కేసీఆర్ హయాంలో 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు దక్కేలా విధానాలు తెచ్చారని, అదే పద్ధతి విద్య విషయంలోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ వచ్చాక ఏర్పాటుచేసిన వైద్య కళాశాలల్లో స్థానికేతర విద్యార్థులకు రిజర్వేషన్ అమలు చేయలేదని, స్థానికులకే సీట్లు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస నిధులైనా ఇవ్వకపోతే పంచాయతీలు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఎలా నిర్వహిస్తాయని ప్రశ్నించారు. ఉపాధి హామీ, ఆరోగ్య మిషన్ వంటి పథకాల కింద కేంద్రం ఇచ్చిన రూ.2100 కోట్లను గ్రామాలకు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లించిందని, దీంతో కేంద్రం నుంచి రావాల్సిన మరిన్ని నిధులకు బ్రేక్ పడిందన్నారు. కాంగ్రెస్ పాలన చేపట్టిన 8 నెలల్లో పంచాయతీలకు పైసా కూడా ఇవ్వలేదన్నారు.

గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల్లో 235 వైద్య పోస్టుల భర్తీ

- రేపు వాకిన్ ఇంటర్వ్యూల నిర్వహణ



హైదరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్నా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపాదికన భర్తీ చేయనున్నారు. ఈమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 235 మంది వైద్యుల పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఉస్మానియా వైద్య కళాశాలలో ప్రొఫెసర్ పోస్టులు-8, అసోసియేట్ ప్రొఫెసర్-23, అసిస్టెంట్ ప్రొఫెసర్లు-111, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు-33 ఉన్నాయి. గాంధీలో ప్రొఫెసర్ పోస్టులు-3, అసిస్టెంట్ ప్రొఫెసర్లు-29, సీనియర్ రెసిడెంట్స్-24, ట్యూటర్లు-4 పోస్టులున్నాయి. ఈ పోస్టులను వాకిన్ ఇంటర్వ్యూ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. ఈమేరకు 9న ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. 12న ధ్రువపత్రాల పరిశీలన, 13న అభ్యంతరాల స్వీకరణ, 14న ఎంపిక ప్రక్రియ ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇంటర్వ్యూలను గాంధీ మెడికల్ కాలేజీలో వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీలో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ సమక్షంలో నిర్వహించనున్నారు. ఈ నియామకాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. నియామకాలు పారదర్శకంగా జరిగేలా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఎంఈ, టీవీవీపీ కమిషనర్‌లను నోడల్ అధికారులుగా నియమిస్తూ సర్కారు జీవో జారీ చేసింది.

ఆ ఆస్పత్రుల్లో వైద్యులు పెరిగారు

కాగా వైద్య ఆరోగ్యశాఖలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీలతో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో వైద్యుల కొరత నెలకొందన్న వార్తల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ దానిపై స్పష్టతనిచ్చింది. దీర్ఘకాలం ఒకే చోట ఉన్న వారిలో 40 శాతం మందిని బదిలీ చేయాలని జీవో 80 చెబుతోందని, ఆ మేరకే బదిలీలు చేపట్టామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. బదిలీలతో గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల్లో రోగులకు అందుతున్న వైద్యసేవలపై ప్రభావం లేదని, ఆ రెండింట్లో గతం కంటే వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ఉన్నారన్నారు. ఉస్మానియాలో గతేడాది 169 మంది డాక్టర్లు, 247 మంది నర్సులుంటే... ప్రస్తుతం 266 మంది వైద్యులు, 263 నర్సులున్నారని వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక గాంధీలో ఇంతకు ముందు 295 మంది డాక్టర్లు, 191 మంది నర్సులుండగా...ప్రస్తుతం 362 మంది వైద్యులు, 287 మంది నర్సులున్నారని వెల్లడించింది.

భూముల సర్వేకు డ్రోన్లు

ప్రత్యేయ యాప్‌తో అనుసంధానం.. జియో ట్యాగింగ్‌తో ఫొటోలు

- గంటలో 100 ఎకరాల దాకా కొలతలు
- ఐఐటీ హైదరాబాద్ పరిశోధకుల రూపకల్పన
- దేశంలో తొలి సర్వే డ్రోన్‌గా గుర్తించిన కేంద్ర సర్కారు



గాల్లో ఎగురుతూ ఫొటోలు తీస్తున్న డ్రోన్

కంది, ఆగస్టు 7: భూములను గొలుసులతో కొలవడం సంప్రదాయ పద్ధతి! దీనికి మనుషులు ఎక్కువే అవసరం. సమయమూ బాగానే పడుతుంది. ఎకరం-రెండకాలను కొలిచేందుకు గంటకు పైగా పడుతుంది. డిజిటల్ యంత్రాలు వచ్చేశాయ్.. కాబట్టి మనుషులు తక్కువ అవసరం.. సమయమూ కొంత తగ్గింది! మరి.. ఒకే ఒక గంటలో 100 ఎకరాల భూమిని సర్వే చేయగలిగేలా వ్యవస్థ ఏదైనా అందుబాటులోకొస్తే? అద్భుతమే కదా! ఆ వ్యవస్థ వచ్చేసింది. అదే.. డ్రోన్లద్వారా భూ సర్వే పద్ధతి! సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పరిశోధకులు భూములను సర్వే చేసేందుకు ప్రత్యేక డ్రోన్లను రూపొందించారు. ఈ డ్రోన్లను మార్కెట్లోకి ప్రవేశపెట్టడానికి ఐఐటీ-హెచ్‌లోని ఇంక్యుబేషన్ విభాగం అధికారులు క్రిస్టల్‌బాల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంతో స్టార్టప్ కంపెనీ ప్రారంభించారు. ఈ డ్రోన్‌లను డీజీసీఏ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) అంగీకరించింది. భూముల సర్వేలో దీని పనితీరు పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం ఈ డ్రోన్లను సర్వే డ్రోన్లుగా గుర్తించింది. ఫలితంగా దేశంలోనే తొలి సర్వే డ్రోన్‌గా గుర్తింపు పొందింది. మోడల్-వీ పేరుతో తయారుచేసిన ఈ డ్రోన్లు సెకండ్‌కు 8 మీటర్లు ఎత్తుకు ఎగురుతాయి. ఒకసారి చార్జింగ్ చేస్తే 50 నిమిషాల పాటు గాలిలోనే ఎగరగల సామర్థ్యంతో వీటిని తయారు చేశారు. భూ సర్వేపై రూపొందించిన ఓ ప్రత్యేక యాప్‌ను అనుసంధానం చేస్తే గాల్లోకి ఎగిరి జియో టాగింగ్‌తో ఫొటోలు తీసి సర్వే హద్దుల వివరాలను పక్కాగా వెల్లడిస్తుంది. ఈ డ్రోన్ల తయారీ కోసం 32మంది ఏరోనాటికల్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్యోగులుగా నియమించుకున్నారు. ఈ డ్రోన్లతో భూ సర్వేలు అత్యంత వేగంగా చేయవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. వీటితో పాఠశాల విద్యార్థులకు వివిధ రకాలుగా పాఠ్యాంశాలు కూడా బోధించవచ్చునని తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం రెండు నెలల క్రితం ఇదే స్టార్టప్ కంపెనీ ద్వారా 100 డ్రోన్లను కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఈ సర్వే డ్రోన్లు 300 వరకు అమ్ముడయ్యాయని తెలిసింది. అతి త్వరలోనే గాల్లో గంటసేపు ఎగిరే సామర్థ్యంతో పంట పొలాల్లో మందులు పిచికారి చేసే డ్రోన్లు, సర్వేలెన్స్ డ్రోన్లు అందుబాటులోకి రానున్నాయని పరిశోధకులు వెల్లడించారు. మంగళవారం సంగారెడ్డి పరిధిలోని కందిలో ఈ డ్రోన్లను ఐఐటీ-హెచ్ స్టార్టప్ కంపెనీ ఉద్యోగులు గాల్లోకి ఎగరవేసి వాటి పనితీరును పరీక్షించారు.

డ్రోన్లతో సర్వే ఇలా..

భూ సర్వే కోసం తొలుత ఈ డ్రోన్‌లకు మొబైల్ ఫోన్‌లో 'మిషన్ ప్లానర్' లేదా 'ల్యాండ్ మెజర్‌మెంట్ యాప్'లను అనుసంధానం చేయాలి. తర్వాత స్థలం యజమాని చూపించే భూమి హద్దులను బట్టి ఆ యాప్ ద్వారా ఒక బెంచ్ మార్కును గీస్తారు. ఆ యాప్‌లోని కేఎంఎల్ (కీహోల్ మార్కప్ లాంగ్వేజ్) ద్వారా హద్దులను గుర్తించి సర్వే చేయాలనుకున్న ప్రదేశాన్ని మొత్తం చతురస్రాకారంలో ఒక రూట్ మ్యాప్ తయారు చేస్తారు. ఆ మ్యాప్‌తో డ్రోన్‌ని గాల్లోకి వదులుతారు. కేఎంఎల్ ఆధారంగా ఆ డ్రోన్ తీసే ఫొటోలకు మిషన్ ప్లానర్ యాప్‌లో గూగుల్‌లోని సర్వే ప్రదేశం ఉన్న విలేజ్ మ్యాప్‌ను అనుసంధానం చేసి రిపోర్ట్ ఇస్తారు. ఈ సాంకేతికతతో గంటకు 100 ఎకరాలు సర్వే చేయవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. ఈ డ్రోన్లతో భూముల సర్వేతో పాటు కొండలు, గుట్టలు, బురద ప్రాంతాలు, నీటి కుంటలు లాంటి ప్రదేశాల్లో సులువుగా కొలతలు తీయొచ్చు. డ్రోన్ కెమెరాల్లో వాడే కెమెరా మ్యాడ్యూల్‌ను బట్టి మైనింగ్‌లలో, పవర్ ప్లాంట్లు, రైల్వే ట్రాక్ కూడా సర్వే చేయొచ్చునని వారు తెలిపారు.

గత సర్కారు నిర్వాకంతో
పంచాయతీలకు ఇక్కట్లు

- మీ హయాంలో సర్పంచుల ఆత్మహత్యలు చేసుకున్నారు..
- హరీశ్ మర్చిపోయారా?: మంత్రి సీతక్క



హైదరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ నిర్వాకంవల్లే గ్రామ పంచాయతీలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే హక్కు వారికి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో కనీసం పాల్గొనకుండా రాజకీయాలు చేయడం హరీశ్‌రావుకు తగదన్నారు. 'పదే పదే అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మరు. మీ ప్రభుత్వ హయాంలోనే సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మర్చిపోయారా?' అని నిలదీశారు. ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి సీతక్క ఓ ప్రకటనలో ఖండించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.10,170 కోట్లు కేటాయించి రూ.5,988కోట్లే విడుదల చేసిందన్నారు. పంచాయతీలకు 44శాతం నిధులివ్వకుండా గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకుందని ఆరోపించారు. నేషనల్ రూర్బన్ (రూరల్ అర్బన్) మిషన్‌కు 2019 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయేనాటికి రూ.1,200 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేయించిన పనులకు సంబంధించి ఆరేళ్లుగా రూ.940 కోట్లు, రూరల్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.600కోట్ల బిల్లులు చెల్లించలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నూతన పంచాయతీ చట్టం ద్వారా అడ్వర్టైజింగ్, మైనింగ్ వంటి పన్నులను పంచాయతీలకు రాకుండా చేసిందని, పంచాయతీలను ఆదుకోకపోగా ఆర్థికంగా మరింత దెబ్బతీశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంచాయతీలకు నిధులు కేటాయించలేదన్నారు. కేసీఆర్ జన్మదినం కోసం ఫిబ్రవరిలో మొక్కలు నాటించారని విమర్శించారు. కాగా మూడు రోజుల్లోనే 25 లక్షల మొక్కలు నాటించామని, 29 వేల కిలోమీటర్ల రహదారులు, 18 వేల కిలోమీటర్లకుపైగా డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచామని, ఇది బీఆర్ఎస్ నేతలకు కనబడటంలేదని సీతక్క పేర్కొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత: భారతి హోళికేరి

ములుగు/గజ్వేల్/సిద్దిపేట టౌన్/రాయికోడ్, ఆగస్టు 7: భావితరాల భవిష్యత్ కోసం మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత ప్రతీఒక్కరు తీసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రత్యేకాధికారి భారతి హోళికేరి అన్నారు. బుధవారం ములుగు మండలం జప్తిసింగాయపల్లి గ్రామాన్ని ఆమె సందర్శించి, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీవో దేవకీదేవి, డీఆర్డీవో పీడీ జయదేవ్, ఎంపీడీవో కేవీఆర్.శర్మ పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులను దూరం చేయడానికే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఉమ్మడి మెదక్ జిల్లా స్వచ్ఛదనం-పచ్చదనం ప్రత్యేకాధికారి, ఆర్కియాలజీ విభాగం కార్యదర్శి భారతి హోళికేరి అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో ఫీవర్ సర్వే, గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. ఆమెవెంట డీఆర్డీవో జయదేవ్ ఆర్య, డీపీవో దేవకీదేవి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి ఎంపీడీవో ప్రవీణ్ పాల్గొన్నారు. స్వచ్ఛ బడి కోసం అరెకరం స్థలం ఇస్తేనే.. ఇంత అద్భుతంగా నిర్వహణ జరుగుతుందని, పది ఎకరాలు ఇస్తే ఇంకా అద్భుతంగా నిర్వహణ చేసేలా ఉన్నారని కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) జాయింట్ డైరెక్టర్ నారాయణరావు నిర్వాహకులను అభినందించారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పరిశీలన కోసం ఉమ్మడి మెదక్ జిల్లాకు ప్రత్యేకాధికారిగా నారాయణరావును ప్రభుత్వం నియమించింది. దీంతో సిద్దిపేట పట్టణంలోని రెవెన్యూ, శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రత్యేకాధికారులదేనని రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం మండల రాయికోడ్ పరిధిలోని నల్లంపల్లి, మహ్మదాపూర్, పిప్పడ్‌పల్లి, గ్రామాల్లోని వన నర్సరీలను, డంపింగ్‌యార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో అమృత, ఎంపీడీవో ఎంఎం.షరీఫ్, ఎంపీవో అంజలీదేవి, మండల అధికారులు పాల్గొన్నారు.



జప్తిసింగాయపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న భారతి హోళికేరి

మిషన్ భగీరథ కట్వాల్‌ను ఢీకొన్న ఆటో, డ్రైవర్ మృతి

కొల్చారం, ఆగస్టు 7: కొల్చారం మండలం రంగంపేట వైపు నుంచి మెదక్ వైపు వెళ్తున్న ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మిషన్ భగీరథ కట్వాల్‌ను ఢీకొట్టడంతో ఆటోడ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన కొల్చారం మండలం వరిగుంతం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చోటు చేసుకున్నది. కొల్చారం ఏఎస్‌ఐ తారాసింగ్ వివరాల ప్రకారం.. టేక్మాల్ మండలం అసన్‌పల్లికి చెందిన శంకరయ్య(38) ఆటో మరమ్మతుల కోసం రంగంపేట మీదుగా మెదక్‌కు వెళ్తున్నాడు. వరిగుంతం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆటో అదుపు తప్పి రోడ్డుకు అవతలి వైపు ఉన్న మిషన్ భగీరథ కట్వాల్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ శంకరయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసత్రికి తరలించినట్లు తెలిపారు.

దోపిడీ ఘటనలో ముగ్గురి అరెస్టు

తూప్రాన్, ఆగస్టు 5: దోపిడీ ఘటనలో ముగ్గురిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శివానందం వివరించారు. హైదరాబాద్ కొంపెల్లికి చెందిన అమీన్ అబ్దుల్ లలాని మసాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. జూలై 9న నిజామాబాద్‌లో ఇమ్రాన్ వద్ద కలెక్షన్ డబ్బులు రూ.5 లక్షలు తీసుకుని నిజామాబాద్ నుంచి రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో కొంపెల్లికి బయలుదేరాడు. తూప్రాన్ పట్టణ శివారు హైవే బైపాస్‌లో వినోద్ దాబా హోటల్ వద్ద రాత్రి 8.50 గంటలకు డ్రైవర్ బస్సును నిలిపాడు. అమీన్ అబ్దుల్ లలాని డబ్బున్న బ్యాగులో సీటుపై పెట్టి భోజనం చేసేందుకు బస్సు దిగాడు. అదే సమయంలో బస్సులో ఉన్న రూ.5 లక్షలు బ్యాగు దోపిడీ జరిగింది. ఈ కేసుకు సంబంధించి మహారాష్ట్రకు చెందిన సురజ్ పండిట్ గుంజాల్ డికోలే, సంతోష్ సాయబ్‌రావు డికోలే, సునీల్ అర్జున్‌జాదవ్‌లను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు సునిల్ పండిట్ గుంజాల్ డికోలే పరారీలో ఉన్నట్లు వివరించారు. నిందితుల వద్ద కారు, మొబైల్ ఫోన్ సీజ్ చేసినట్లు వివరించారు.

మహిళను చంపేందుకు కుట్ర

నర్సాపూర్, ఆగస్టు 7: ఒంటరి మహిళపై పెట్రోల్ పోసి హత్య చేయాలని గుర్తు తెలియని దుండగులు కుట్ర పన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిన్నచింతకుంటకు చెందిన లక్ష్మి మంగళవారం రాత్రి ఇంట్లో కిటికీ పక్కనే మంచంపై పడుకుని ఉన్నది. రాత్రి 2 గంటల తర్వాత కిటికీలో నుంచి పెట్రోల్ పోయగా.. ఆమెపై పడింది. ఇంతలోనే పెట్రోల్ పోసినవారు మంట అంటించడంతో మంచంపై బెడ్‌షీట్ తగులబడిపోయింది. వెంటనే ఆమె పక్కకు జరగడంతో ప్రమాదం తప్పిందని పేర్కొన్నది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణ చేపడుతున్నారు. తనకున్న ఎకరం భూమిని కాజేసేందుకే తమ సమీప బంధువులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని బాధితురాలు లక్ష్మి వాపోయింది.

యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి

నర్సాపూర్, ఆగస్టు 7: యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడిచేశాడు. నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామానికి చెందిన శ్రీశైలం పొలానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడిచేసేందుకు యత్నించగా.. శ్రీశైలం అరవడంతో పారిపోయారని తెలిపారు. ఈ ఘటనలో శ్రీశైలంకు స్వల్ప గాయాలు కాగా.. కుటుంబసభ్యులు నర్సాపూర్ ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

3 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

జోగిపేట, ఆగస్టు 7: మండలంలోని డాకూర్ శివారులో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మూడు కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్, మద్య నిషేధం శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని డాకూరు వాహన తనిఖీలు చేపట్టామన్నారు. వట్‌పల్లి మండలం గౌతాపూర్ వద్ద మోహియోద్దీన్ బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తుండగా తనిఖీ చేయగా.. 3.05 కిలో ఎండు గంజాయి లభించినట్లు వివరించారు. ఈ గంజాయి విలువ రూ.1.80 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కాగా బైక్‌ను సీజ్‌చేసి, మోహియోద్దీన్‌ను అదుపులోకి తీసుకుని జైలుకు పంపించామన్నారు.

ఉద్యమ కళాకారులకు నిరుద్యోగ భృతి కల్పించండి

గుమ్మడిదల, ఆగస్టు 7: ఉద్యమ కళాకారులకు నిరుద్యోగ భృతి కరువైందని, వెంటనే కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిన్నారం, గుమ్మడిదల ఉమ్మడి కళాకారులు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ విషయమై కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో పరశురాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనచైతన్య కళాసంస్థ అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ తెలంగాణ సాంస్కృతిక సారథి పర్యవేక్షణలో ఉద్యోగాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు. కళాకారులు రొయ్యపల్లి రవి, ఎర్రవల్లి బాల నరసింహులు, మరిగాని యాదగిరి, పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో 25,812 మంది రైతులకు రుణమాఫీ: డీసీసీబీ ఏజీఎం

వెల్దుర్తి, ఆగస్టు 7: ఉమ్మడి మెదక్ జిల్లాలోని డీసీసీబీలో 25,812 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని డీసీసీబీ ఏజీఎం, వెల్దుర్తి నోడల్ అధికారి రమేష్ తెలిపారు. బుధవారం వెల్దుర్తి డీసీసీబీలో జరిగిన రుణమాఫీ పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 25,812 మంది రైతులకు రెండు విడతల్లో రూ.125.65 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. వెల్దుర్తి బ్రాంచ్‌లో రెండు విడతల్లో 949 మంది రైతులకు రూ.3 కోట్ల 76లక్షల రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ జరిగిన వారిలో 209 మంది రైతులకు రూ.కోటి 38 లక్షలు పంపినీ చేశామని ఆయన వివరించారు. డీసీసీబీలో అసైన్డ్ భూములు ఉన్న రైతులకు కేవలం పంటల రుణమాలు మాత్రమే ఇస్తున్నామని, అది కూడా వారితో సెల్ఫ్ డిక్లరేషన్ రాయించుకుని ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, వెల్దుర్తి డీసీసీబీ మేనేజర్ రవీందర్, సొసైటీ సీఈవో సిద్ధయ్య పాల్గొన్నారు.

కన్నప్రేమను మరిచి రోకలిబండతో కొట్టి...

- మానసిక వికలాంగుడైన కొడుకును చంపిన తండ్రి
- మద్యం మత్తులో ఘాతుకం



ప్రదీప్(ఫైల్)

పెద్దశంకరంపేట, ఆగస్టు 7: కొడుకు మానసిక వైకల్యాన్ని కన్నతండ్రే భరించలేకపోయాడు. కన్నకొడుకు అనే మమకారం కూడా లేకుండా మద్యం మత్తులో రోకలి బండతో కొట్టి ప్రాణం తీశాడు. మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో ఈ దారుణం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దశంకరంపేట ఇందిరా కాలనీకి చెందిన పిరయిల సాయిలు, భాగమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడికి వివాహమవ్వగా భార్యతో కలిసి వేరుగా ఉంటున్నాడు. చిన్నకుమారుడు ప్రదీప్(16) మానసిక వికలాంగుడు కావడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. కూలీ పనులు చేసుకుంటూ తల్లిదండ్రులే ప్రదీప్ ఆలనాపాలన చూస్తుంటారు. ప్రదీప్‌కు ప్రభుత్వం నుంచి వికలాంగ పింఛను కూడా వస్తోంది. అయితే, ప్రదీప్ మానసిక వైకల్యాన్ని తండ్రి సాయిలు భరించలేకపోతున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికొచ్చిన సాయిలు రోకలిబండతో ప్రదీప్‌ను కొట్టాడు. దీంతో ప్రదీప్ అక్కడికక్కడే మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

హవేళిఘణపూర్, ఆగస్టు 7: రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ బుధవారం మృతిచెందాడు. మండలంలోని ఫరీద్‌పూర్‌తండాకు చెందిన బానోత్ దుర్గపతి(50) మెదక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించేందుకు తన బైక్‌పై వెళ్లాడు. కూచన్‌పల్లి శివారులోని మగ్దుంపూర్ రోడ్డు వద్ద కుక్కలు అడ్డురావడంతో బ్రేక్ వేసి కిందపడ్డాడు. సమాచారం అందుకున్న కుటుంబీకులు మెదక్ ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సురేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఏఎస్‌ఐ రాజు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కాగా దుర్గపతి పార్థీవదేశానికి ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయం కింద రూ.20 వేలు అందజేశారు.

మరో ఘటనలో వ్యక్తి..

చేర్యాల, ఆగస్టు 7: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతిచెందాడు. కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మాదాసు శ్రీహరి(31) ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీహరి సెల్‌ఫోన్ చెడిపోవడంతో రిపేర్ కోసం చేర్యాలలోని బంధువైన దొమ్మాట నవీన్‌కు అందించాడు. మంగళవారం రాత్రి సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లేందుకు బావమరిది రాజుతో కలిసి బైక్‌పై చేర్యాలకు వచ్చాడు. ముగ్గురూ కలిసి ముస్త్యాలకు వెళ్లి బర్త్‌డేలో పాల్గొన్నారు. విందు అనంతరం ఇంటికి తిరిగి వెళ్తుండగా.. చేర్యాల పట్టణ శివారులోని కల్వర్టు వద్ద కుక్క అడ్డురావడంతో బైక్ అదుపు తప్పి కిందపడిపోయారు. శ్రీహరికి తీవ్రగాయాలు కావడంతో సిద్దిపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

జహీరాబాద్, ఆగస్టు 7: ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. న్యాల్‌కల్ మండలం మండలం రాంతీర్థకు చెందిన చాకలి సిద్ధన్న కూతురు తేజస్విని, భార్య అంబికతో కలిసి బైక్‌పై కర్ణాటకలోని మన్నెక్కెల్లిలో గల ఓ బ్యాంకులో పనులను పూర్తి చేసుకుని జహీరాద్ వైపు వస్తున్నారు. సత్వార్ సమీపంలో జాతీయ రహదారిపై (టీజీ 08-0337) నంబరు గల బైక్ వేగంగా వచ్చి ముందు వెళ్తున్న వీరి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో అంబిక అక్కడికక్కడే మృతిచెందింది. కూతురు, భర్తకు స్వల్పగాయాలయ్యాయి. సిద్ధన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.







మహిళల భద్రతకు 'భరోసా'


చిన్నారికి కేక్ తినిపిస్తున్న మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు 7: మహిళల భద్రతకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తాయని మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎస్పీ సెంటర్ లోని సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అత్యాచార బాధితులు, మహిళలకు భరోసా కేంద్రం అండగా ఉంటూ పని చేస్తుందన్నారు. 24 గంటల పాటు మహిళ పోలీసులు అందుబాటులో ఉంటూ బాధితులకు భరోసా కల్పిస్తారన్నారు రెండేళ్ల కాలంలో భరోసా కేంద్రం ద్వారా 150 కేసులు నమోదుతో పాటు అవగాహన కార్యక్రమాలు, 147 మంది బాధితులకు రూ.27,74,500 పరిహారం అందజేసినట్టు తెలిపారు. 10 కేసుల్లో శిక్షలు కూడా పడ్డాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

' ధరణి ఆపరేటర్‌ను తొలగించాలి'

కల్హేర్, ఆగస్టు 7: సంగారెడ్డి జిల్లా నిజాంపేట తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కర్ర నవత అనే ధరణి ఆపరేటర్‌ను విధుల నుంచి తొలగించాలని మండల రైతులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రతీ రైతు వద్ద లంచం అడుగుతూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న ఆమెపై గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఆమె అవినీతిపై విచారణ జరిపి మండల రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదులో నిజాంపేట రైతులు కోరారు.

మూడోరోజు ముమ్మరంగా స్వచ్ఛదనం-పచ్చదనం

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మూడో రోజైన బుధవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. పలుచోట్ల అవగాహన ర్యాలీలు నిర్వహించారు.


సదాశివపేట: ఆత్మకూరులో మొక్క నాటి నీరు పోస్తున్న టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలాజగ్గారెడ్డి


చేగుంట మండలం రుక్మాపూర్‌లో మొక్కను నాటి నీరు పెడుతున్న మెదక్ డీపీవో యాదయ్య

సదాశివపేట/కొండాపూర్/కంది/కంగ్టి/నారాయణఖేడ్/ జహీరాబాద్, ఆగస్టు 7: సదాశివపేట మండలం ఆత్మాకూర్ గ్రామంలో బుధవారం 3వ రోజు అధికారులు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలాజగ్గారెడ్డి హాజరై గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొండాపూర్ మండలంలోని తొగర్‌పల్లి గ్రామాన్ని డీపీవో సందర్శించారు. మురుగు కాలువల్లో పూడికతీత, పారిశుధ్య చర్యలపై పలు సూచనలు చేశారు. కందిలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, కార్యదర్శి విద్యాధర్ సిబ్బందిచే రోడ్లపక్కల ఉన్న చెత్తను శుభ్రం చేయించి, ఆయా ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. కంగ్టి మండలంలోని నాగన్‌పల్లి, దెగుల్‌వాడి, భీంరా, కంగ్టి, తదితర గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి నూతన్‌కుమార్ ఆధ్వర్యంలో మురికి కాలువలు శుభ్రం చేయించి మొక్కలు నాటారు. నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లిలో ఖేడ్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ అధికారి శ్రీధర్‌రావు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో బుధవారం అధికారులు, నాయకులు ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవోలు మహేందర్‌రెడ్డి, మహేష్ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

మెదక్ జిల్లాలో..

చేగుంట/చిన్నశంకరంపేట/అల్లాదుర్గం/కౌడిపల్లి/ కొల్చారం/ నర్సాపూర్, ఆగస్టు 7: ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పేర్కొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం చేగుంట మండలంలోని చేగుంట, ఉల్లితిమ్మాయిపల్లి, అనంతసాగర్, రుక్మాపూర్ గ్రామాలను మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సందర్శించారు. రుక్మాపూర్‌లో పారిశుధ్య పనులను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామంలో మొక్కలు నాటారు. నార్సింగి మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆవరణలో మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మొక్కలు నాటారు. చిన్నశంకరంపేట ఎంపీపీ కార్యాలయాన్ని జడ్పీ సీఈవో ఎల్లయ్య సందర్శించి రికార్డులను పరిశీలించారు. రుద్రారం వీధుల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛదనం- పచ్చదనం ర్యాలీ చేపట్టారు. అల్లాదుర్గం మండలంలోని ముప్పారం గ్రామంలో రైతులకు, ప్రజలకు ఎంపీడీవో శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కౌడిపల్లి మండలం సదాశివపల్లి గ్రామంలోని వీధుల్లో పీఆర్ డీఈ, గ్రామ ప్రత్యేక అధికారి అమరేశ్వర్ మురుగుకాలువలను, పారిశుధ్య పనులను పరిశీలించారు. నర్సాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిగూడ తండాలో ఎంపీడీవో మధులత పర్యటించి స్వచ్ఛదనం-పచ్చదనం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కొల్చారం మండలంలోని వసురాం తండాలో వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ గృహాల్లో వర్షం నీటి నిల్వలు, లార్వా ఉంటే ఆ నీటిని పారబోయించి, మురికి నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు.

ఆటో బోల్తా.. వ్యక్తి దుర్మరణం


రాత్ల మోజ్యా(ఫైల్)

చిలప్‌చెడ్, ఆగస్టు 7: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలం పరిధిలోని గౌతాపూర్ గ్రామశివారులో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లక్కచెరువు తండాకు చెందిన రాత్ల మోజ్యా(70) గడ్డిమందు కోసం మధ్యాహ్నం జోగిపేటకు వెళ్లేందుకు గౌతాపూర్ గ్రామానికి కుమారుడి బైక్‌పై వచ్చాడు. అక్కడి నుంచి జోగిపేటకు వెళ్లేందుకు గోపాల్ ఆటోలో ఎక్కాడు. డ్రైవర్ అజాగ్రత్తగా, వేగంగా ఆటో నడపడంతో గుజిరితండా శివారులో ఉన్న గుంతలో ఆటో పడి బోల్తాపడింది. ఈ ఘటనలో రాత్ల మోజ్యా తలకు బలంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న రాత్ల దీప్ల, బానోత్ పుల్యాలకు గాయాలైనట్టు తెలిపారు. మృతుడి కుమారుడు రాత్ల గంగ్యా పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ మిస్బావుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శివంపేటలో వృద్ధులకు 'ఆయుష్' వైద్యశిబిరం


శివంపేటలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న ఆయుష్ వైద్య సిబ్బంది

పుల్‌కల్, ఆగస్టు 7:చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ అధ్వర్యంలో బుధవారం వృద్ధుల కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్వహించిన ఈ శిబిరంలో రక్తపోటు, షుగర్, కీళ్ల నొప్పులు, నడుం నొప్పి, అజీర్ణం, మలబద్ధకం, అర్షమొలలు తదితర వ్యాధుల పరీక్షలను నిర్వహించారు. చౌటకూర్ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎం.రమేశ్‌బాబు ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేశారు. శిబిరంలో ఎంపీఈవో ఆర్.శ్రీకాంత్, డీపీఎం రవి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఫార్మసిస్టు ఎం.నర్సయ్య, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతం పాఠశాలను సందర్శించిన ఎస్సీఆర్టీ బృందం


వరిగుంతం పాఠశాలలో బోధనను పరిశీలిస్తున్న ఎస్సీఆర్టీ బృందం

కొల్చారం, ఆగస్టు 7: మండల పరిధిలోని వరిగుంతం పాఠశాలను విద్యా ప్రవేశ్‌లో భాగంగా జిల్లాస్థాయి బృందంతో పాటు ఎస్సీఆర్టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దర్శన బుధవారం సందర్శించి పలు అంశాలపై సర్వే నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలు, తరగతి నిర్వహణ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల ప్రతిస్పందనలు, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ నిర్వహణ- చర్చ తదితర ఆరు అంశాలలో సమగ్రంగా పరిశీలించి వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికార సుదర్శన మూర్తి, ఫీల్డు ఇన్వెస్టిగేటర్లు తిరుపతిరెడ్డి, సుభాష్‌రెడ్డి, సీఆర్పీ సాయికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీటర్‌పాల్ పాల్గొన్నారు.

ఉదారత చాటుకున్న జగ్గారెడ్డి తనయుడు

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 7: మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన నాగరాజు సంగారెడ్డిలో పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పని చేస్తుండగా ప్రమాదానికి గురై కాలును కోల్పోయాడు. సంగారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చి వద్ద దివ్యాంగుడి అవస్థను చూసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తనయుడు తూర్పు భరత్‌సాయిరెడ్డి దివ్యాంగుడికి వీల్‌చైర్‌ను తన టీమ్ సభ్యులతో అందజేశాడు. ఈ సందర్భంగా నాగరాజు భరత్ సాయిరెడ్డికి కృతజ్ఞలు తెలిపాడు.

బాలుడి వైద్యానికి పంజా విజయ్‌కుమార్ భరోసా

మెదక్ అర్బన్, ఆగస్టు 7: పుట్టుకతోనే బుద్ధి మాంద్యం లోపంతో బాధపడుతున్న బాలుడి వైద్యానికి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి పంజా విజయ్‌కుమార్ అండగా నిలిచారు. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచారు. మెదక్ పట్టణానికి చెందిన కాస అరవిందర్‌కుమార్, ప్రవళిక దంపతులకు జన్మించిన నేహన్‌సాయి పుట్టుకతో బుద్ధి మంధ్యం లోపంతో బాధపడుతున్నాడు. దాంతో తల్లిదండ్రులు ఎన్నో ఆసుపత్రులకు తీసుకెళ్లినా ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సరైన చికిత్స చేయించలేకపోయారు. ఈ విషయాన్ని బాలుడి తల్లిదండ్రులు విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో నేహాన్‌సాయికి ప్రత్యేక చికిత్సలు చేయించారు. రెండు నెలల పాటు వైద్య చికిత్స అందించేలా అండగా నిలిచారు.

మాణిక్‌రావును నాయకుల పరామర్శ

జహీరాబాద్, ఆగస్టు 7:జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఇటీవల ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. అయితే అనారోగ్యం నుంచి కోలుకున్న ఎమ్మెల్యే బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయానికి రావడంతో నాయకులు, కార్య కర్తలు,అభిమానులు పెద్దసంఖ్యలో చేరుకుని ఆయనను పరామర్శించారు.









యువత చేనేత వస్త్రాలను ధరించాలి


సంగారెడ్డిలో జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఇతర అధికారులు

సంగారెడ్డి రూరల్/సంగారెడ్డి అర్బన్/నారాయణఖేడ్/కౌడిపల్లి, ఆగస్టు 7 : యువత చేనేత వస్త్రాలు ధరించి, ఆ రంగాన్ని కాపాడాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం సంగారెడ్డిలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ ఐటీఐ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రజలకు చాటి చెబుతూ ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, చేనేత జౌళి శాఖ అదనపను సంచాలకులు వెంకటరావు, చేనేత, ఉన్ని చేనేత సహకార సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ చేనేత వస్త్రాలను ధరించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమలో ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణఖేడ్ మండలంలోని వెంకటాపూర్ క్రాస్‌రోడ్స్ సమీపంలోని మార్కండేయ భవన్‌లో బుధవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈసందర్భంగా మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలో ప్రద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు పిస్కే నర్సింహులు అధ్వర్యంలో పద్మశాలీ భవనం వద్ద మార్కండేయ మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేనేత జెండాను ఎగురవేశారు.

సదాశివపేటలో సంగారెడ్డి కలెక్టర్ తనిఖీలు

సదాశివపేట, ఆగస్టు 7 : సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి బుధవారం సదాశివపేట పట్టణంలో ఆకస్మిక తనిఖీలతో అధికారులను బెంబేలెత్తించారు. ఊబచెరువును పరిశీలించి చెరువుకట్ట బఫర్‌జోన్‌లో వెంచర్ వేయడం పట్ల ఇరిగేషన్, రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. తక్షణమే వెంచర్‌పై విచారణ జరిపి పూర్తిస్థాయి రిపోర్టు ఇవ్వాలని కలెక్టర్ తహసీల్దార్ సరస్వతీని ఆదేశించారు. వెంచర్ యాజమాన్యంపై రైతులు, మత్స్యకారుల పిర్యాదు చేయగా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే చెరువు కట్ట రహదారిని క్లీయర్ చేయాలని ఆదేశించారు. ఊబచెరువు మినీట్యాంక్‌బండ్ అధ్వాన నిర్వహణపై మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించారు. బురదమయంగా ఉన్న ట్యాంక్‌బండ్ రోడ్డును బాగు చేయాలని బల్దియా అధికారులను ఆదేశించారు. పట్టణంలో నూతనంగా నిర్మించి ప్రారంభించిన 30 పడకల సర్కారు ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రోగులతో మాట్లాడి సేవలను తెలుసుకున్నారు. ల్యాబ్‌లో రక్త పరీక్షల యంత్రాలు, అవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోవండపై కలెక్టర్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. పట్టణంలో సాయిబాబా మందిరం వద్ద 1100కిలోలీటర్ల సామర్థ్యం గల మిషన్‌భగీరథ పంప్‌హౌజ్‌ను కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. పంప్‌హౌజ్ ఆవరణలో మొక్కను నాటారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ జె.ఉమా, తహసీల్దార్ కె.సరస్వతి, ఇంజనీర్ ఏ.రాజేష్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

ప్రధానమంత్రి బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కల్చరల్, ఆగస్టు 7: మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అందించే ప్రధానమంత్రి బాలపురస్కార్ అవార్డులు 2024-25 సంవత్సరం గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. దీని కోసం 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బాల, బాలికలు అర్హులని తెలిపారు. వివిధ రంగాల్లో ఆవిష్కరణ, సృజనాత్మకత, మంచి అభ్యాసన వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర సాంకేతికత మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాల, బాలికలు ఈ నెల 31 లోపు http:s://awards.govt.in అనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

రాయికోడ్, ఆగస్టు 7: విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జడ్పీఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులను విద్యార్థులు, పూలమాలల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, ఉపాధ్యాయులు రవీందర్, కిషోర్ బాబు, గోదావరి, మంజూల, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడి చేసినవారిని శిక్షించాలి


ఖేడ్‌లో విధులను బహిష్కరించి నినాదాలు చేస్తున్నన్యాయవాదులు

నారాయణఖేడ్, ఆగస్టు 7: జనగామలో న్యాయవాదులపై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం ఖేడ్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సంబంధించిన న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. న్యాయవాదులపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించి, ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి, న్యాయవాదులు చంద్రశేఖర్‌రావు, లక్ష్మణ్‌రావు, నర్సింహారావు, సంగమేశ్వర్‌రెడ్డి, సుధాకర్, విష్ణువర్ధన్‌రెడ్డి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

యానిమల్ కేర్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలి


యానిమల్‌కేర్ సెంటర్ పనులను పరిశీలిస్తున్న మెదక్ కలెక్టర్

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 7 : నిర్మాణంలో ఉన్న ఎనిమల్ కేర్ సెంటర్‌ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం పట్టణ శివారులో నిర్మిస్తున్న సెంటర్ పనులను పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కుక్కలబెడద ఎక్కువగా ఉన్నందున వెంటనే పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. డంపింగ్‌యార్డులో చెత్త నిర్వహణను పరిశీలించి తడి, పొడి చెత్తను సేకరించినప్పుడే వేరుచేసి తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. 1, 14, 30, 31, 32వ వార్డుల్లో పర్యటించారు. కలెక్టర్ వెంట చైర్మన్ చంద్రపాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

దూప్‌సింగ్ తండా బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలి

హవేళిఘణపూర్, ఆగస్టు 7 : మండలంలోని స్కూల్ తండా, దూప్‌సింగ్ తండాలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొని మొక్కలను నాటారు. దూప్‌సింగ్ తండా మార్గమధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, ఏపీవో లక్ష్మణ్, మాజీ సర్పంచ్ యామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల కోసం ఆర్టీసీ బస్సులను వినియోగించేవారికి 10శాతం రాయితీ

● జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్‌హుస్సేన్

జహీరాబాద్, ఆగస్టు 7: శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకునేవారికి రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్టు జహీరాబాద్ ఆర్టీసీ డిపోమేనేజర్ జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సేవలో ఆర్టీసీ నిత్యం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే వివాహాది శుభకార్యాలయాలకు బస్సులను వినియోగించుకునే వారికి 10% రాయితీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు జహీరాబాద్ డిపో పరిధిలో 38వేల మంది ప్రయాణించారని, వారిద్వార రూ.20.79కోట్ల మేర ఆదాయం వచ్చిందన్నారు. ప్రస్తుతం జహీరాబాద్ డిపోకు రోజుకు సగటున రూ.21లక్షల వరకు కలెక్షన్ వస్తుందని వివరించారు. కాగా ఆర్టీసీకి సంబంధించిన గమ్యం యాప్‌ను మొబైల్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుంటే బస్సులు వచ్చి, పోయే సమయం, వివరాలు తెలుస్తాయన్నారు.

నేటి నుండి ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు

పాపన్నపేట, ఆగస్టు 7: ఈ నెల 8వ తేదీ నుంచి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు పాపన్నపేట ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మహేశ్వర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రియాజ్‌లు సంయుక్త ప్రకటనలు వెల్లడించారు. ఈ నెల 8 నుండి సెప్టెంబర్ 10 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో అడ్మిషన్ పొందడానికి అవకాశం ఉందని వారు వెల్లడించారు. మిగతా వివరాలకు 9912335581 నెంబర్లు సంప్రదించాల్సిందిగా సూచించారు.

నిధుల కోసం సీతక్కను కలిసిన ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, ఆగస్టు 7: నర్సాపూర్ నియోజకవర్గంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవులరాజిరెడ్డి వినతిపత్రం అందచేశారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి స్వగృహంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినందుకు రాజిరెడ్డి నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో మోస్తరు వర్షం

మెదక్/నారాయణఖేడ్/పెద్దశంకరంపేట, ఆగస్టు 7: ఉమ్మడి మెదక్ జిల్లాలో బుధవారం మోస్తారు వర్షం కురిసింది. మెదక్ జిల్లాలోని మాసాయిపేట మండలంలో అత్యధికంగా 31.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. తూప్రాన్‌లో 20ఎం.ఎం.రామాయంపేటలో 19.1 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ముసురు పట్టి సన్నటి జల్లులు కురుస్తున్నాయి. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో సాధారణ వర్షం కురిసింది. పెద్దశంకరంపేటలో బుధవారం ఉదయం నుంచి చిరుజల్లులతో వర్షం కురిసింది. అయితే సాయంత్రానికి ఓ మోస్తరు భారీ వర్షం కురిసింది. అంతర్గత రహదారులపై నీరు పొంగి పొర్లడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. పలు గృహాల్లోకి మురుగునీరు ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారులు మొత్తం చిత్తడిగా మారాయి. కాగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌ప్రాంతంలో సాయంత్రం గంట పాటు భారీ వర్షం కురిసింది. మురుగునీటికి వరద తోడు కావడంతో ప్రధాన రోడ్లలో మురుగు కాల్వలు పొంగిపొర్లాయి. రాజీవ్ చౌక్‌ప్రాంతం మొత్తం చెరువును తలపించే విధంగా జలమయమైంది. మున్సిపల్ సిబ్బంది వరదనీటికి అడ్డు తొలగించి నీటిని కాలువల్లోకి మళ్లింపజేశారు.

గ్రామాల్లో మైనంపల్లి పర్యటన

హవేళిఘణపూర్, ఆగస్టు 7; మండలంలోని వాడి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన చిన్నారి బుజ్జికి, గాజిరెడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం అందజేశారు. ఆయన వెంట నాయకులు మహేందర్ రెడ్డి, పరుశురాం, శ్రీనివాస్, సాయిలు, మంజుల,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ భోజనశాలను సందర్శించిన ఆర్డీవో

పుల్‌కల్, ఆగస్టు 7: చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను బుధవారం అందోలు-జోగిపేట ఆర్డీవో పాండు ఆకస్మికంగా సందర్శించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్‌కుమార్‌తో కలిసి ఆర్డీవో కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలుర భోజనశాల, కూరగాయలు నిల్వ గదిని తనిఖీ చేశారు. అనంతరం ఆర్డీవో, కళాశాల ప్రిన్సిపాల్ జి.నరసింహ విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల ముందుభాగంలో నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు.

బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నేరం

● పొగాకు నియంత్రణ జిల్లా అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

హత్నూర, ఆగస్టు 7: బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధమని, ఉల్లంఘించినవారికి జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని పొగాకు నియంత్రణ జిల్లా అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్ బస్టాండ్ చౌరస్తా ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. విద్యాలయాల వద్ద వంద మీటర్ల వరకు పొగాకు సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమన్నారు.

'ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంటు మార్చాలి'

నర్సాపూర్,ఆగస్టు 7: ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్‌మెంటు రెడ్డిపల్లి సమీపంలో మార్చాలని అదేవిధంగా భూములు కోల్పోయే రైతులకు పరిహారం పెంచాలని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. బుధవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డితో ఆర్డీవో కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మండలపార్టీ అధ్యక్షులు మల్లేశం, యువజన నాయకుడు రవిగౌడ్‌తో పాటు రైతులు చర్చించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో సర్వేలు చేసినప్పుడు ట్రిబుల్‌ఆర్ రోడ్డు రెడ్డిపల్లి-పెద్దచింతకుంట మధ్య నుంచి చేశారని ఇప్పుడు అలైన్‌మెంటు మార్చి రెడ్డిపల్లి సమీపం నుంచి ఉద్దేశపూర్వకంగానే సర్వే చేస్తున్నారని తద్వారా గ్రామ రైతులు తీవ్రంగానష్టపోతున్నారన్నారు. ఇప్పటికే కాళేశ్వరం కాలువకు, హైటెన్షన్ లైన్ల కోసం భూములు కోల్పోయామని, ఇప్పుడు ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం భూములు ఇస్తే తామెలా బతకాలని ప్రశ్నించారు. పైగా కోటి రూపాయల వరకు పలికే భూమికి కనీసం రూ.20లక్షలు కూడా ఇవ్వడం లేదన్నారు. అయితే అలైన్‌మెంటు మార్చాలని లేకుంటే పరిహారం బహిరంగమార్కెట్‌కు తగినట్టుగా ఇవ్వాలని కోరారు. ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, ఆగస్టు 7: సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, క్రైం జరిగిన వెంటనే సైబర్ క్రైం వెబ్‌సైట్‌లో రిపోర్టు చేయాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సుభాష్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, షీటీంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి ఏఎస్పీ భోజనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● పాపన్నపేట, ఆగస్టు 7: సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కి ఫోన్ చేసి సహాయం పొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు, అధ్యాపకులు రమేష్, సంతోష్, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దశంకరంపేట, ఆగస్టు 7: ఉపాధి హామీ పథకంలో ఉన్న పనులను రైతులు ఉపాధిహామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దశంకరంపేట ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్కాపూర్‌లో ఉపాధిహామీ పండుగ ద్వారా చేపట్టిన పాంపాండ్, హర్టికల్చర్ ప్లాంటేషన్, తదితర పనులను ఆమె పరిశీలించారు. ఉపాధిహామీ పథకంలో ఉన్న పనుల గురించి రైతులకు ప్రజలకు సిబ్బంది వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నవాజుద్దీన్, టీఏలు, రైతులు పాల్గొన్నారు.

సిర్గాపూర్ కేజీబీవీని పరిశీలించిన సేఫ్టీ టీం

కల్హేర్, ఆగస్టు 7; సిర్గాపూర్ కేజీబీవీలో విద్యార్థుల సేఫ్టీ, సెక్యూరిటీ టీం సభ్యులు బుధవారం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లోని అన్ని అంశాల ఆధారంగా తనిఖీలు నిర్వహించారు.ఉపాధ్యాయుల హాజరు, భోజనం, బాలికలకు అందుతున్న వసతుల గురించి పరిశీలించామని టీం సభ్యులు నాగారం శ్రీనివాస్ తెలిపారు.